TELTEL/12233

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 71 ఆదివారం, జనవరి 05 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665

7382566600

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని

# కాంగ్రెస్



- గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి 04:** వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలే దని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయింద న్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం

మిగతా 2లో...



## వ్యవసాయ భూములకే

# రైతు భరోసా

- 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి4:** తెలంగా ణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాల ని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవ సాయేతర భూములను మినహా యించారు. రాళ్లూ,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయం గా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్

మిగతా 2లో...

## కేసీఆర్ దేశాన్ని శాసించే

# రోజులు మళ్ళీ వస్తాయి

- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు



**/హైదరాబాద్,జనవరి4:** కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతు న్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు

మిగతా 2లో...

## ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ...

- 'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



2లో

## బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై

# మంత్రి పొన్నం సమీక్ష....

- బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శాఖాపరమైన బడ్జెట్ సన్నాహక సమావేశం



**/హైదరాబాద్,జనవరి4:** గత బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు, అమలు తదితర వాటిపై బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ బడ్జెట్ పై శాఖాపరమైన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అధికారులను బడ్జెట్ కి కేటాయించే అంశాలపై తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ లో అమలు చేస్తున్న పథకాలను చేయూత ద్వారా వాటికి కేటాయించే బడ్జెట్ ప్రతిపాదనల పై పలు సూచనలు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిందని దానిని మెనూ ప్రకారం అమలు చేయాలని అధికారులను ఆదే శించారు. జూన్‌లో పాఠశాలలు

మిగతా 2లో...

# హైడ్రా మరో కీలక నిర్ణయం

- సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్




**/హైదరాబాద్,జనవరి4:** హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించే ందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:3 0 గంటల నుంచి మధ్యాహ్నా 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించ నున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అం దుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పా టుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వు లు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్క రించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివా దాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండను న్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పు డా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబం ధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకు న్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నా యి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబం ధించి ఫిర్యాదులను స్వీకరి ంచేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొనను న్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్ లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను

మిగతా 2లో...

## చైనాలో హెచ్ఎంపీవీ

# వైరస్ వ్యాప్తి

- ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే




2లో

## తొలి జాబితాను విడుదల

# చేసిన బీజేపీ పార్టీ




**న్యూఢిల్లీ, 04:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే 29 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు ఫస్ట్ లిస్ట్‌ను శనివారం రిలీజ్ చేసింది. న్యూ ఢిల్లీలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ పర్వేశ్ వర్మను బరిలోకి దింపింది. ఇక ఇటీవలే ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఢిల్లీ మాజీ మంత్రి కైలాశ్ గెహ్లోట్‌కు తొలి జాబితాలో చోటు దక్కింది. ఆయన్ని బిజ్వాసన్ స్థానం నుంచి పోటీకి దింపింది. కరోల్‌బాగ్ నుంచి దుశ్యంత్ చౌటాలా, రాజౌరి గార్డెన్ నుంచి మాజిందర్ సింగ్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ పోటీ చేయబోతున్నారు.

## ప్రజాప్రతినిధుల క్వార్టర్లకు నోటీసులు

/హైదరాబాద్,జనవరి4: ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయా లంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్ గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడిం చారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని , మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి

### - ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే




/హైదరాబాద్,జనవరి4: చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

## హైడ్రా మరో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్‌ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

### - కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జనవరి4: పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

## వ్యవసాయ భూములకే రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుదీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 దఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి



/హైదరాబాద్,జనవరి4: మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది.

## ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ...

- 'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్,జనవరి4: రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని 'టీజీ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ 'లో శనివారం జరిగిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించింది. భర్తీ ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియామక పత్రాలను అందజేస్తున్నాం. ఈ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. హోంశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు' అని పేర్కొన్నారు. 'అగ్నిమాపక శాఖా సిబ్బంది సేవలు అభినందనీయం. ముఖ్యంగా ఖమ్మంలో వరదలు తలెత్తినప్పుడు వీరు కీలకంగా వ్యవహరించారు. ఎక్కడ విపత్తు తలెత్తినా మేమున్నామంటూ రంగంలోకి దిగి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. అన్నగా.. పెద్దన్నగా నిలుస్తున్నారు' అని ప్రశంసించారు. ' ఏడాది వ్యవధిలోనే అగ్నిమాపక శాఖకు సంబంధించిన విభాగాల్లో 878 మందిని రిక్రూట్ చేశాం. రాబోయే రోజుల్లో ఈ శాఖను మరింత బలోపేతం చేస్తాం. అగ్నిమాపక శాఖ సిబ్బందిపై గురుతర బాధ్యత ఉంది. విపత్తులు తలెత్తినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండాలి' అని సూచించారు. '4 నెలల కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్లకు అభినందనలు ఉద్యోగాల్లో చేరిన తర్వాత నీతి, నిజాయితీగా వ్యవహరించాలి. మీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి' అని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, ఫైర్ డీజీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై మంత్రి పొన్నం సమీక్ష...

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభం అయ్యేలోపు వారికి అందించే యూనిఫామ్స్ , పుస్తకాలు ఇతర వస్తువులు అందించాలన్నారు. బీసీ గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ఇప్పటికే గీతా కార్మికుల కోసం 10 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ జరిగిందని దానిని అధిక మొత్తంలో పెంచుతామన్నారు. ఇప్పటికే సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన విధంగా మోడ్రన్ దోభిఘట్ లు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కుల వృత్తులకు ప్రాధానత్య ఇవ్వాలని సూచించారు. కుల వృత్తులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కుమ్మరి వృత్తి వారి నుండి అధునాతన వస్తువులు మట్టి పాత్రలు కప్స్ , వాటర్ బాటిల్స్ తయారు చేసి మట్టి పాత్రల పై అవగాహన కల్పించాలని సూచించారు.

## కనగల్ మండల ప్రజలకు నూతన అంబులెన్స్



**మనప్రజాప్రతినిధి//కనగల్** మండల ప్రజలు 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ప్రోగ్రాం మేనేజర్. కనగల్ మండల ప్రజలు మండలంలో నూతనంగా ప్రారంబించిన 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని 108 సేవల జిల్లా ప్రోగ్రాం. మేనేజర్ నజీరుద్దీన్ గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సదుపాయలతో కూడిన అత్యాధునిక 108 అంబులెన్స్ అందుబాటులో ఉన్నదని మండల ప్రజలకు ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడిన మరియు గర్భిణీ స్త్రీలు 108 కి ఫోన్ చేసి ఆపదలో ఉన్నవారు సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం. ఎగ్జిక్యూటివ్. మదు మరియు 108 సిబ్బంది పాల్గొన్నారు.

## మనం మన ప్రెస్ క్లబ్ సమావేశంలో కమిటీ సభ్యుల ఎన్నిక



**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ జనవరి 4**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక చెర్రీస్ రెస్టారెంట్ లో జరిగినటువంటి మనం మన ప్రెస్ క్లబ్ రిపోర్టర్ల సమావేశంలో మనం మన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు మనం మన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ అఫ్జల్, గౌరవ అధ్యక్షులుగా గద్దల సుబ్బారావు, ఉపాధ్యక్షులు గా సంతోష్, విష్ణు, కోశాధికారి నక్కా లక్ష్మయ్య, సెక్రటరీ జగన్, జనరల్ సెక్రటరీ నరేష్,ప్రచార కార్యదర్శులు గా అర్జున్ రావు,రవీంద్ర,సునీత,శేఖర్, కార్యదర్శి సభ్యులు జికృష్ణ,కె.రవి.ఎ.నరసింహారావు,కె.పూర్ణాచారి,రిషి,రఘు లను ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు...

## పేద విద్యార్థులకు సైకిల్ పంపిణి





**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం,** స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాపానాయుడు పేట ఉన్నత పాఠశాల నందు ఉన్న 15 మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూస్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా పేద పిల్లలకు సైకిల్ ఇవ్వడం చాలా అభినందనీయమని ప్రతి ఒక్క విద్యార్థి దీనిని సక్రమంగా వినియోగించుకొని అందరూ ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జ్ఞాన రాధిక మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యక్రమం ద్వారా సైకిల్స్ పంపిణీ చేయడం చాలా అభినందనీయం. కుక్కలగుంట, ఆర్ వి కండ్రిక గ్రామాల నుండి వచ్చే ట్రైబల్ విద్యార్థులు రోజు 7 కిలోమీటర్లు నుండి రావాలి.ఈరోజు స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా సైకిల్స్ ఇవ్వడం వలన వారు ప్రతి రోజు స్కూల్ కి హాజరు అవుతారు అని ఈ కార్యక్రమం పేద విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకొస్తుంది. అని తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ డైరెక్టర్ మరుపూరి శేఖర్ మాట్లాడుతూ సైకిల్ పంపిణి కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులకు 15 సైకిల్స్ పంపిణీ చేయడం జరిగింది ప్రతి విద్యార్థిని పాఠశాలకు నిలిచిపోకుండా వెళ్లడానికి మరియు ఆడపిల్లల భద్రత పరంగా కూడా ఉంటుంది అని మా సంస్థ ఉద్దేశం.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఇంచార్జి తేజోవతి, ప్రముఖ సంఘ సేవకులు చంద్రశేఖర్, స్ఫూర్తి ఫౌండేషన్ టీచర్స్ మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యూ క్యాలెండర్ ఆవిష్కరణ



**మన ప్రజా ప్రతినిధి ఆందోల్ నియోజకవర్గం రిపోర్టర్4/** అల్లాదుర్గం మండల పి ఆర్ టి యు ఎస్ శాఖ ఆధ్వర్యంలో 2025 మండల విద్యాధికారి శ్రీ.ధనుంజయ గారు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జెడ్పి జిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రవికుమార్ గారు జెడ్ పి హెచ్ ఎస్ ముస్లాపూర్ ప్రధానోపాధ్యాయులు రమేష్ గారు జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు గారు పి ఆర్ టి యు అల్లాదుర్గం మండల శాఖ అధ్యక్షులు జనార్ధన్ గారు జనరల్ సెక్రెటరీ రంజ్యా నాయక్ గారు పిఆర్టియు రాష్ట్ర మండల బాధ్యులు పి. కృష్ణయ్య గారు సత్యనారాయణ గారు నాగరాజు నాగభూషణం, హలీం, రాజు, స్వప్న,నిర్మల, విద్యాసాగర్, రాజేశ్వరరావు కృష్ణ వేణు మాధవ్,చంద్రశేఖర్ నామ్య రామకృష్ణ ఖదిరైమాద్ మరియు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## వేంసూర్ లో రెండో రోజు ఇళ్లస్థలాలు పోరాటంలో పెద్ద ఎత్తున కదిలిన పేదలు గుడిసెలు వేస్తున్న దృశ్యం





**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 04.** ఖమ్మం జిల్లా వేంసూరు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిన్న ప్రారంభమైన ఇళ్ల పోరాటం రెండవ రోజు పేదలు పెద్ద ఎత్తున కదిలి గుడిసెలు వేసుకునేందుకు సిద్ధమై గుడిసెలు వేసుకున్నారు ఈ సందర్భంగా గుడిసె వాసులను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ భూమి సాధించుకునే వరకు ఇళ్ల స్థలం వచ్చేవరకు పేదలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్నా పేదలకు కూడు గూడు గుడ్డ అందించడంలో పాలకులు వైఫల్యం చెందారని ముఖ్యంగా బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పేదల పరిస్థితి దయనీయంగా మారిందని, సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని కనీస అవసరాలు కూడా తీరే స్థితి లేదని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలను వంచనకు గురి చేసిందని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు బడా కార్పొరేట్ సంస్థలకు రైతులు పేదలను పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు.ఈనాడు పేదలు బతకటం బహు కష్టంగా మారిందని ఒక సెంటు స్థలం కూడా కొనలేని స్థితి ఏర్పడిందని ఈ స్థితిలో సిపిఐ ఆధ్వర్యంలో పేదలు ఐక్యమై ఇళ్ల స్థలాల పోరాటాన్ని కొనసాగిస్తున్నామని ఇళ్ల స్థలాలు పట్టాలు ఇళ్లు వచ్చేవరకు పేదలందరూ ఐక్యత ప్రదర్శించి పోరాటంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు సిపిఐ ఎర్రజెండా అనేకమంది పేదలకు ఇళ్ల స్థలాలు,సాగు భూములు పోడు భూములు,పోరాడి సాధించిన ఘనత సిపిఐ కి ఉందని పేదలు ఐక్యంగా దీన్ని కొనసాగించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ షేక్ రంజాన్ బి వేంసూర్ శాఖా కార్యదర్శి లాల్ మహమ్మద్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాగసిరి వెంకటేశ్వరావు చెన్నారావు బాలకృష్ణ పుల్లమ్మ హమీద్ అజయ్ రమేష్ సీతమ్మ వెంకటేశు సరోజిని శ్రీలత అంజమ్మ యాకూబ్ రాంబాబు కొండల్ చెల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం

**బి ఐటీ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు..**



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం..** ఏర్పేడు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాపానాయుడు పేట మరియు జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఏర్పేడు మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ప్రారంభించిన ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని పాప నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి ఏ.దయాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా గొప్ప సంకల్పంతో యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా వారిని కూడా కన్న బిడ్డలవలే బాధ్యతగా భావించి వారి ఆరోగ్య రీత్యా వారికి కూడా కళాశాలలోనే నాణ్యమైన మధ్యాహ్న భోజనమును అందించి డ్రాప్ అవుట్ లు కాకుండా విద్యార్థులందరూ నూరు శాతం హాజరుతో నూరు శాతం ఉత్తీర్ణత శాతం వచ్చేలా సంకల్పించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని విద్యార్థులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల ఏర్పేడు ప్రధానోపాధ్యాయురాలు సునీత పాపనాయుడుపేట జూనియర్ కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్, వెంకట సుబ్బమ్మ,లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన,విద్యార్థులకు బహుమతులు అందజేత





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 04** జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే ఎన్ శ్రీనివాసరావు, సహాయ ఇన్స్పెక్టర్ దినేష్ శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత పట్ల అవగాహన ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. రోడ్డు భద్రతకు సంబంధించి కఠిన ప్రశ్నలకు సైతం సమాధానం చెప్పిన మన్విత్ అనే విద్యార్థికి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు రూ. 1000 నగదు బహుమతి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అంబులెన్స్, పోలీస్ లకు ఫోన్ చేయడంతో పాటు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. 18 సంవత్సరాలు లోపు వారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. జీబ్రా క్రాసింగ్ లైన్స్, రోడ్డు సిగ్నల్స్ , పట్ల అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రయోజనాలు వివరించారు.

## తొలి జాబితాను విడుదల చేసిన బీజేపీ పార్టీ

**న్యూఢిల్లీ, జనవరి 4 :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే 29 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు ఫస్ట్ లిస్ట్‌ను శనివారం రిలీజ్ చేసింది. న్యూ ఢిల్లీలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ పర్వేశ్ వర్మను బరిలోకి దింపింది. ఇక ఇటీవలే ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఢిల్లీ మాజీ మంత్రి కైలాశ్ గెహ్లాట్‌కు తొలి జాబితాలో చోటు దక్కింది. ఆయన్ని బిజ్వాసన్ స్థానం నుంచి పోటీకి దింపింది. కరోల్‌బాగ్ నుంచి దుశ్యంత్ చౌటాలా, రాజౌరీ గార్డెన్ నుంచి మాజిందర్ సింగ్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ పోటీ చేయబోతున్నారు.

## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..





**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా..** కళాశాలల విద్యార్థులకు చేయూతగా మధ్యాహ్నం భోజనం.విద్యా వ్యవస్థకు వన్నెతెస్తున్న యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాలికల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని తరగతి గదులలో రూపుదిద్దుకుంటున్న దేశ భవిష్యత్తు నీరసించిన విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వంతో జవసత్వాలు రూపుదిద్దుకుంటాయి అన్న దానికి నిదర్శనం.విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కూటమి నాయకులు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కళాశాల యాజమాన్యం విద్యార్థినిలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మెదడు,గుండె జబ్బులతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం చేసిన ఆర్యవైశ్య సంఘం!



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 04.** ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన పేద ఆర్యవైశ్యుడు నూక సుబ్రహ్మణ్యంగుప్తా మెదడుకు సంబంధించిన వ్యాధి సోకి అంతే కాకుండా గుండె కు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ కొద్దిరోజులుగా ఖమ్మం నగరంలోని ఏపెక్స్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు.ఆర్థిక పరిస్థితి బాగా లేక సాయం కోసం ఆదుకున్నే ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న నూక గూర్చి తెలుసుకున్న గంగారం గ్రామ ఆర్యవైశ్యులు కొందరు మానవతా దృక్పథంతో మనస్సు చలించి నూక సుబ్రహ్మణ్యం కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.అనంతరం ఆర్య వైశ్యులు మాట్లాడుతూ వారి జాతి దైవమైన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా ఆత్మార్పణ సమయంలో జాతికి ఇచ్చిన సందేశం ఏదైతే ఉందో దానిని పాటిస్తున్నామని సంపాదించిన ధనంలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు,పుణ్యక్షేత్ర సందర్శనలకు ఖర్చు చేయాలని వాసవీ మాత తెలిపారని తెలిపారు.ఈ కార్యక్రమంలో:- వంకదారు వాసు,వందనపూ వెంకటేశ్వరరావు,సుగ్గల బాబురావు, ముత్తా సురేష్, ముత్త అబ్బులరావు, వ%శీ%దనపు చిన్న వెంకటేశ్వరరావు,సమయమంతుల సత్యనారాయణ,వంకాయలపాటి ప్రసాద్,చవ్వా శ్రీను,గుడివాడ ముక్తే శ్వరరావు,సమయమంతుల శ్రీనివాసరావు,వందనపు చలపతిరావు,ఓబులశెట్టి పుల్లారావు,తాటికొండ గురునాధం,రాచమళ్ళ రాము,చిరునోముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం కి 25కేజి ల బియ్యం బస్తాలు వితరణ చేసిన జనసేన ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా





**మన ప్రజాప్రతినిధి// శ్రీకాళహస్తి మండలం.** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ప్రతి గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం గత 24 వారాలుగా నిర్వహిస్తున్నారు. ఈ వారం 25 వ వారం కావడంతో శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత కోటా 25 బియ్యం బస్తాలు డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహణ సమన్వయకర్తలు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి వితరణ చేసి , అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ రోజు కార్యక్రమంలో దాదాపు 500 మందికి అన్నదానం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తిలో ప్రతి వారం అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ 25 వారాల్లో వేలమంది పేదల ఆకలి తీర్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పేట చంద్ర శేఖర్, కావలి శివకుమార్, తోట గణేష్, భాగ్య లక్ష్మి ,పేట చిరంజీవి, రవి కుమార్ రెడ్డి, కవిత , బాలాజీ, నితీష్, వెంకటరమణ , దుమ్ము రాయల్ , శారద, గాయత్రి, సురేష్, శీను, తేజ , దినేష్, మని.. తదితరులు పాల్గొన్నారు..

## లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )** నేరేడుచర్ల రాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మీటింగ్ నిర్వహించడ జరిగింది. నేరేడుచర్ల పెయింటింగ్ యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంక రెడ్డి మునిసిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కి ఎల్లప్పుడూ అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, ఈ యూనియన్ కి మేమంతా వెన్నంటే



ఉంటావని అని అన్నారు తదనంతరం లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు నన్నెపంగా శీను, మరియు యూనియన్ ప్రధాన కార్యదర్శి సందీప్, ట్రెజరీ ఇంజమూరిమల్లయ్య,, కార్యవర్గ సభ్యులు పున్నయ్య బండ నాగేష్, మరియు శ్రీరాములు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మల్లన్న సాగర్ ఉట్టిదే అంటివిగా రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు ఆయువు పట్టుగా ఎలా మారుతుంది?

**రైతు భరోసాకు కొర్రీలు పెడుతూ రైతులను అవమానపరుస్తున్నావు?**



**మన ప్రజాప్రతినిధి న్యూస్ సిద్ధిపేట టౌన్ న్యూస్:** మల్లన్న సాగర్ పనికిరాని ప్రాజెక్టు అని అవసరం లేకున్నా మల్లన్న సాగర్ నిర్మించినవు అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని విమర్శించ్చిన రేవంత్ రెడ్డి ఈ రోజు హైదరాబాద్ కు 20 టీఎంసీల నీళ్ళు తీసుకుపోవడానికి ప్రతిపాదనలు ఎలా చేశావు రేవంత్ రెడ్డి అని కొండం రవీందర్ రెడ్డి, వైస్ యంపిపి కీసరి పాపయ్య, యంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఇట్టమేన శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ లు అన్నారు. శనివారం నాడు హరీష్ రావు గారి క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ రైతులకు రైతుభరోసా క్రింద ఎకరానికి 15 వేలు ఇచ్చి రైతులను ఆదుకుంటాం మాకు ఓట్లు వేస్తే రైతులకు 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి గద్దెనెక్కినాక తెడ్డు చూపిస్తూ రోజుకో కొర్రి పెడుతూ రైతులను అవహేళన చేస్తున్నాడని వారు మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉత్తదేనని మల్లన్న సాగరు అవసరంలేనిది అని మాట్లాడిన రేవంత్ రెడ్డి సంవత్సరానికి 20 టీఎంసీలు నీరును హైదరాబాద్ ప్రజలకు తాగడానికి అందించాలని ఎలా ప్రతిపాదించారో చెప్పాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాజీ ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులు ముందుచూపుతో ఈ ప్రాజెక్టులను నిర్మించారని ఒక రోజుతో ఒక కాలంతో పోకుండా శాశ్వతంగా రైతులకు సాగునీరు ప్రజానీకానికి తాగునీరు అందించాలని దృఢ సంకల్పంతో ఈ ప్రాజెక్టులను నిర్మించారని మీలాగా అబద్ధాల మాటలు మాట్లాడుతూ కాలాన్ని వెల్లదీయలేదని ఏ పని చేసిన ప్రజల కోసమే నని ప్రజల కోసం వారు పరితపించారని మీరు మీ స్వలాభాల కోసం పదవుల కోసం పాకులాడుతూ అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కావు రేవంత్ రెడ్డి అని వారు అన్నారు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ఆంక్షలు లేకుండా రైతు భరోసా అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ లేకుంటే ప్రభుత్వాన్ని మెడలు వంచైనా రైతుబంధు రైతులకు ఇప్పిస్తామని వారు హెచ్చరించారు.

# ఫీజుల నియంత్రణకు చట్టబద్ధ కమిషన్ ను ఏర్పాటు చేయాలి

**నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా** నూతన సంవత్సరం ప్రారంభం నుంచి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులనుఅరికట్టే విధంగా అలాగే సామాన్య, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు లబ్ధి చేకూరేలా ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అన్నారు. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణకు చట్టబద్ధమైన కమిషన్ ను ఏర్పాటు చేయాలని.. అలాగే కనీసం మూడేళ్లపాటు ఒకే రకమైన ట్యూషన్ ఫీజును అమలు చేసేలా చూడాలన్నారు.

శనివారం స్థానిక ఎన్.బి.ఎం.ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు ఇష్టానుసారంగా పెంచుతున్న ఫీజులను కట్టడి చేయాల న్నారు. ఒక్కొక్క పాఠశాలలో ఒక్కో రకమైన ఫీజులను నిర్ణయించడం అనేది సరికాదన్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫీజుల నియంత్రణ కోసం కమిటీని వేసిందని, కానీ కమిటీ సూచనలను అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనంగా కనబడుతుందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు నియంత్రణ చట్టం తీసుకొచ్చి, పేద మధ్యతరగతి కుటుంబాలను ఈ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు

# బి ఎల్ ఆర్ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో ముగిసిన అన్నదాన కార్యక్రమం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అడవిదేవులపల్లి మండలం జనవరి 4**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శ్రీ దాస ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో మాల ధరించిన స్వాములందరికీ డిసెంబర్ 4వ తారీఖున అన్నదాన కార్యక్రమం మొదలుపెట్టి జనవరి 4వ తారీఖు వరకు 32 రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని శనివారం రోజున ముగించడం జరిగింది అనంతరం మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ మాల ధరించిన స్వాములందరికీ ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్నారు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు మాల ధరించిన స్వాములందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ బండి నాగేశ్వరరావు గురు స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇట్టి కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలని కోరుతూ శ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు మండల కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ అభిమానులు పాల్గొన్నారు


# మధ్యాహ్న భోజన నిర్వాహకురాలలుకి ఘనంగా సత్కారం




**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )** ఇటీవల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలనందు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నిర్వహించిన జిల్లాస్థాయి వంటల పోటీలనందు నేరేడు చర్ల పాఠశాల తరపున పాల్గొని జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించిన మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు చందమల్ల మంగమ్మను ఉపాధ్యాయని ఉపాధ్యాయులు సత్కరించి అభినందించారు ప్రధానోపాధ్యాయు లు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న మధ్యాహ్న భోజన పథకమును తమ సంఘ సభ్యురాళ్లతో కలిసి 15 ఏళ్లుగా నిర్వహిస్తూ విద్యార్థులకు రుచికర మైన పౌష్టికాఆహారము వడ్డిస్తున్న చందమల్ల మంగమ్మ ఇటీవల జిల్లా విద్యాశాఖ నిర్వహి ంచిన జిల్లా స్థాయి వంటల పోటీల్లో ద్వితీయ బహుమతి పొందడం ఆనందదాయక మన్నారుపాఠశాలలలో చక్కగామధ్యాహ్న భోజనం నిర్వహించేవారిని విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకిరాముడు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి నాగమణి, ఎన్ వి, భానుమతి వెంకటరెడ్డి బికోజి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ విజయలక్ష్మి సరస్వతి వీటి పాల్గొన్నారు

# వింటర్ వైరస్‌లకు వెరవొద్దు.. సీజనల్ వ్యాధుల్ని తప్పించుకుందాం ఇలా..

**హైదరాబాద్ :** శీతకాలంలో సహజంగానే వైరస్‌ల ప్రభావం ఎక్కువ. వీటితోపాటు బ్యాక్టీరియాలు కూడా తమ ప్రతాపం చూపుతున్నాయి. కొన్ని వైరస్‌లలోని జన్యువులలో ఉత్పరివర్తనలు (మ్యుటేషన్) జరగడం వల్ల కొత్తరకం వైరస్‌లు ఏర్పడతాయి. ఇవి మందులకు తొందరగా లొంగవు. వేగంగా వ్యాప్తి చెంది విజృంభిస్తాయి. ఒక్కోసారి ఆ వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా ప్రబలే ప్రమాదమూ ఉంది. గతేడాది చలి కాలంలో ఎడినో వైరస్ పిల్లలపై తీవ్రంగా ప్రభావం చూపింది. ఈ సంవత్సరం ఇన్‌ఫ్లూయెంజా, మైకోప్లాజ్మా, ఆర్ఎస్ వైరస్‌లు పిల్లలకు ఎక్కువగా సోకుతున్నాయి. వీటిలో మైకోప్లాజ్మా తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. చలి కాలంలో చిన్నారులు ఎలాంటి సీజనల్ వ్యాధుల బారినపడే ప్రమాదముంది? వాటివల్ల కలిగే అనర్థాలేమిటి? ఈ సీజన్‌లో మైకోప్లాజ్మా బారినపడకుండా చిన్నారులను ఎలా కాపాడుకోవాలి? ఆ వైరస్‌కు గురైతే ఎలా గుర్తించాలో నేటి 'ఊపిరి'లో తెలుసుకుందాం. చలికాలంలో అనారోగ్యం కలిగించే వైరస్‌ని 'వింటర్ వైరస్' అంటారు. వీటిలో రైనో వైరస్, ఎంటిరో వైరస్, కరోనా వైరస్, ఇన్‌ఫ్లూయెంజా (ఫ్లూ) పిల్లలకు ఎక్కువగా సోకుతుంటాయి. ఈ సీజన్‌లో పిల్లలపై ఆర్ఎస్‌వీ, మైకోప్లాజ్మా బ్యాక్టీరియా అధికంగా ప్రభావం చూపుతాయి. వీటి తర్వాత ఇన్‌ఫ్లూయెంజా(ఫ్లూ) వైరస్ ఎక్కువమందిపై ప్రభావం చూపుతుంటుంది. 1-5 ఏండ్ల మధ్య వయసు పిల్లలు ఎక్కువగా ఆర్ఎస్ వైరస్ బారినపడుతుంటారు. అలాగే ఒక్కో సంవత్సరం ఒక్కో రకమైన వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా మారుతున్నది. ఇలా ఏడాదికి ఒక వైరస్ పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. నెలలు నిండకుండా పుట్టిన (ప్రీమెచ్యూర్డ్) పిల్లలు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు, పుట్టుకతో గుండె సమస్యలు ఉన్న బాలలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలకు ఈ వైరస్‌లు ఎక్కువగా సోకే ప్రమాదం ఉంది. వీటి ప్రభావం కూడా అధికంగా ఉంటుంది. మైకోప్లాజ్మాజిఈ సంవత్సరం మైకోప్లాజ్మా బ్యాక్టీరియా విజృంభిస్తున్నది. ఇది పిల్లల్లో



న్యుమోనియా కలిగిస్తుంది. సాధారణంగా మైకోప్లాజ్మా ఐదేండ్లు పైబడిన పిల్లలకు సోకుతుంది. కానీ, ఈ సీజన్‌లో 5 ఏండ్లలోపు పిల్లలకు కూడా వస్తున్నది. ఈ బ్యాక్టీరియా వల్ల న్యుమోనియా బారినపడుతున్న పిల్లల సంఖ్య పెరుగుతున్నది. మైకోప్లాజ్మా ఈ స్థాయిలో విజృంభించడం దేశంలో ఇదే తొలిసారి. మైకోప్లాజ్మా లక్షణాలు జ్వరం దగ్గుజి ఆయాసం శ్వాస సమస్య శరీరంపై ఎర్రని చారలు రక్త కణాలు త్వరగా క్షీణించడంనిర్ధారణ పద్ధతులు లక్షణాల ఆధారంగా వ్యాధి అంచనా ఐజీఎం పద్ధతిలో రక్త పరీక్షలు పీసీఆర్ పరీక్షలు చికిత్సా విధానంమైకోప్లాజ్మా సోకిన రోగికి ప్రత్యేక చికిత్సా విధానమంటూ లేదు. లక్షణాల ఆధారంగా సపోర్టివ్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. న్యుమోనియా బారినపడితే అది ఏ రకమైన వ్యాధి? దానికి కారణం ఏమిటి? తెలుసుకోవాలి. న్యుమోనియాకి కారణాన్ని గుర్తించకుండా గుడ్డిగా చికిత్స చేస్తే కోలుకోరు. కొందరికి ఐసీయూ చికిత్స అవసరం ఏర్పడవచ్చు. ఆలస్యం చేస్తే ప్రమాదకరంగా పరిణమించవచ్చు. ఆర్ఎస్ వైరస్‌రెస్పిరేటరీ సిన్సీషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ) ఒక సీజనల్ వైరస్. సీజన్ వ్యాధుల్లో మైకోప్లాజ్మా తర్వాత ఆర్ఎస్‌వీ రెండోస్థానంలో ఉంది. ఇది జూలై డిసెంబర్ మధ్య ప్రభావవంతంగా ఉంటుంది. గుండె సమస్యలున్న పిల్లలు, నెలలు నిండక ముందు (ప్రీ మెచ్యూర్డ్) పుట్టిన పిల్లలపై ఆర్ఎస్‌వీ ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. దగ్గడం, తుమ్మడం, నోటి తుంపర్లు ద్వారా వైరస్ వ్యాప్తి జరుగుతుంది. రోగి వాడిని వస్తువులు వినియోగించినా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. వ్యాధి లక్షణాలు జలుబుజి దగ్గుజి స్వల్ప జ్వరం ఆయాసం ఊపిరితిత్తుల్లోని వాయు నాళాలు మూసుకుపోయి శ్వాస సమస్యలు తలెత్తుతాయి. అప్పుడు శరీరానికి కావాల్సినంత ప్రాణవాయువు అందదు. చికిత్సా విధానంఆర్ఎస్‌వీ బారినపడిన రోగి కోసం ప్రత్యేకంగా మందులేవీ లేవు. లక్షణాలను బట్టి చికిత్స చేస్తారు. కొందరికి ఐసీయూ చికిత్స కూడా అవసరం పడవచ్చు. సాధారణంగా ఏడాదిలోపు వయసు పిల్లల్లో వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల 1- 5 సంవత్సరాల మధ్య వయసు పిల్లల్లో కూడా కనిపిస్తున్నది. తల్లిదండ్రులు ఈ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండటం అవసరం. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో చికిత్స చేయించాలి. ఇన్‌ఫ్లూయెంజాఇన్‌ఫ్లూయెంజా సాధారణ సీజనల్ వ్యాధి. అలాగని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగానూ మారవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఇన్‌ఫ్లూయెంజా వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దీనివల్ల న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంటుంది. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురవుతాయి. అప్పుడు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. సకాలంలో సరైన చికిత్స అందించకపోతే పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉంది. ఇన్‌ఫ్లూయెంజా కూడా ఒక అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఫ్లూ ఉన్నవారు తుమ్మినా, దగ్గినా తుంపర్ల ద్వారా గాలిలో వ్యాపిస్తూ ఇతరులకు సోకుతుంది. ఇంట్లో ఒకరికి సోకితే దాదాపు అందరినీ చుట్టే స్తుంది. లక్షణాలుజి తీవ్రమైన జ్వరం దగ్గు, జలుబు ఒంటి నొప్పులు గొంతు నొప్పి ఆయాసం చికిత్సా పద్ధతులు ఇన్‌ఫ్లూ యెంజాకు ప్రత్యేకమైన చికిత్స లేదు. లక్షణాలను బట్టి మం దులతో చికిత్స చేస్తారు. ఇన్‌ఫ్లూయెంజాను గొంతు, ముక్కు ద్వా రా స్వాబ్ పరీక్షలు నిర్వహించి ఏ రకమైన నిర్ధారించవచ్చు.

# బీసీల గురించి కల్వకుంట్ల కవిత పోరాడటం హాస్యాస్పదం

**బీసీ హక్కుల సాధన ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు ఎద్దేవా**




**సూర్యాపేట( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )** బీసీ సమస్యల మీద బిఆర్ఎస్ ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత పోరాటానికి పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు

శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబుతో కలిసి బీసీ కార్యాలయం ధర్మభిక్షం భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ.....


బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న డిమాండ్ పట్ల ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని 33% గా ఉన్న బీసీ రిజర్వేషన్ ను 27%కు తగ్గించింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, బీసీల ఉద్యమ పితామహుడు జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పెడచెవిన పెట్టింది కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నవాళ్లు ఏనాడూ పులే దంపతులకు కనీసం పూలదండ కూడా వేయలేదని, బీసీ కుల గణన చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేసినప్పుడు కూడా కనీసం స్పందించలేదని ఆయన గుర్తు చేశారు.

అధికారములో ఉన్ననాళ్ళు ఎవరి మాట వినకుండా, అధికార గర్వంతో విర్రవీగి నేడు అధికార పోగానే అమాంతం బీసీల పైన, ఎస్సీల పైన, ఎస్టీ లపైన ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చిందని, కవిత కార్చే మొసలి కన్నీరు పట్ల ఏ బిసి కూడా స్పందించరని ఆయన అన్నారు

అధికారంలో ఉన్నంతకాలం బీసీలను మోసం చేశామని,,, తప్పు జరిగిపోయిందని బీసీ జాతికి క్షమాపణ చెప్పి ఆ తర్వాతే బీసీ ఉద్యమంలోకి అడుగు పెట్టాలని ఆయన హితవు పలికారు బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు బీసీఐక్య ఉద్యమాలు అని వార్యమన్న విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ సంఘాల నాయకత్వం ఆలోచన చేయాలని ఆయన కోరారు

ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకుడు బూర వెంకటేశ్వర్లు గాలి రామకృష్ణ తదితరులు ఉన్నారు

# భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగాలా.. వద్దా.. వైద్య నిపుణులు ఏమంటున్నారు..?



**హైదరాబాద్ :** భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగవద్దని కొందరు చెబుతు ంటారు. నీళ్లను తాగడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావని, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటు ంటారు. అయితే కొందరు మాత్రం భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని, ఇది ఆహారంతో సరిగ్గా కలుస్తు ందని, ఆహారం సులభంగా జీర్ణం అయ్యేందుకు నీళ్ల ఎంత గానో దోహదపడతాయని అంటుంటారు. అయితే వీటిలో ఏది నిజం, ఎవరు చెబుతున్నది అర్థం చేసుకోవాలి, దేన్ని పాటించాలి.. అని చాలా మంది కన్‌ఫ్యూజ్ అవుతుంటారు. అయితే ఈ విషయంలో డాక్టర్లు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. అర గ్లాసు చాలు..భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా పేగుల్లో కదులుతుంది. దీని వల్ల ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే మలబద్ధకం అన్నది ఉండదు. అయితే భోజనం చేసేటప్పుడు మరీ ఎక్కువ నీటిని తాగకూడదు. అర గ్లాసు నీళ్లను మాత్రమే తాగాలని అంటున్నారు. దీని వల్ల మనం తినే ఆహారం పేగుల్లో సులభంగా కదులుతుంది. అలాగే గొంతు పట్టేయకుండా ఉంటుంది. కాస్త నీటిని తాగితే ఫర్వాలేదు. జీర్ణాశయం అందుకు అనుగుణంగా ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. అయితే ఎక్కువ నీటిని మాత్రం తాగకూడదు. అలా చేస్తే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి. 30 నిమిషాల ముందు..ఇక భోజనం చేయడానికి 30 నిమిషాల ముందు నీళ్లను తాగితే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉండదు. ఈ విధంగా నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. అలాగే భోజనం చేసిన అనంతరం నీళ్లను 30 నిమిషాలు ఆగాక తాగాలి. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య ఉత్పత్తి అవకుండా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉండవు. కూల్ డ్రింక్స్, సోడాలు..అయితే చాలా మంది భోజనం చేసే సమయంలో కూల్ డ్రింక్స్, సోడా వంటి పానీయాలను సేవిస్తుంటారు. భోజనం చేసే సమయంలో ఎట్టి పరిస్థితిలోనూ వీటిని తాగరాదు. ఇవి జీర్ణ క్రియకు ఆటంకం కలిగిస్తాయి.

మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీంతో మనకు పోషకాలు సరిగ్గా లభించవు. అలాగే మనం తినే ఆహారం కూడా సరిగ్గా జీర్ణం కాదు. ఫలితంగా అది శరీరంలో కొవ్వుగా పేరుకుపోతుంది. ఇది బరువును పెంచుతుంది. కనుక భోజనం చేసేటప్పుడు సోడాలు,